సారంగాపూర్ : మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కౌట్ల(బీ) గ్రామస్తులు

నిర్మల్‌అర్బన్ : ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, నాయకులు

మామడ : కొరిటికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కోడలు అల్లోల దివ్యారెడ్డి

అభివృద్ధికి పట్టం కట్టండి

- మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
- సారంగాపూర్‌లో విస్తృతంగా ప్రచారం
- గడపగడపకూ బీఆర్ఎస్
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

సారంగాపూర్, నవంబర్, 20 : 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరుగని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ సర్కారు చేసి చూపించామని మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని సోనాపూర్, ఆర్కాయ్ తండా, గోపాల్‌పేట్ తండా, రాజేశ్వర్‌తండా, గోపాల్‌పేట్, సాయి నగర్, మహావీర్‌తండా, దుర్గానగర్, హన్మాన్ తండా, బోరింగ్‌తండా, నాగపూర్, చర్చితండా, రవీంద్ర నగర్, దేవీ తండా, అడెల్లితండా, దేవీ నగర్, ఐకే నగర్‌తండా, అడెల్లి, కుష్టి తండా, రాం సింగ్ తండా, పోట్యా, బండరేవుతండా, ఆదివాసిగూడ, లక్ష్మీనగర్, దుప్యాతండా, సిరిపెల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు సర్కారు పెద్దపీట వేసిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దని, నిర్మల్ నియోజకవర్గం ఎవరి వల్ల అభివృద్ధి జరిగిందో అలో చించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీల పార్టీలను నమ్ముకుంటే నిర్మల్ ప్రాంతం 20 ఏండ్లు వెనక్కివెళ్తుందన్నారు. అనంతరం కౌట్ల (బీ), మహావీర్‌తండా గ్రామాలకు చెందిన 200 మంది కాంగ్రెస్, బీజేపీకి చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల మురళీధర్‌రెడ్డి, ఇందులో రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ నల్లావెంకట్‌రాంరెడ్డి, ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కుమారి అశ్రుతరెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొత్తపెల్లి మాధవరావు, అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అయిటి చందు, ఎంపీటీసీలు శ్రీనివాస్‌యాదవ్, భోజారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ దత్తురాం, నాయకులు రాజ్ మహ్మద్, పాతాని భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కోడలు, కూతురు ప్రచారం..

మామడ, నవంబర్20 : కొరిటికల్ గ్రామంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కోడలు అల్లోల దివ్యా రెడ్డి, మంత్రి కూమార్తె అల్లోల పల్లవి ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. అనంతపేట్ భీమన్న పండుగ సందర్భంగా భీమన్న గజాలను అల్లోల కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఎంపీటీసీ అందె సౌజన్య, బీఆర్ ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కాలగిరి గంగా రెడ్డి, నిర్మల్ మార్కెట్ డైరెక్టర్ నల్ల లింగారెడ్డి, బీఆర్ఎస్‌వై మండ ల యూత్ అధ్యక్షుడు ఎలూరి రమేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ కన్వీనర్ శ్రీనివాస్, రాజసాగర్, రత్నయ్య, లింగం, రవి, రఘు తదితరులు ఉన్నారు.


దిలావర్‌పూర్ : ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అల్లోలను గెలిపించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 20 : బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పేర్కొన్నారు. నిర్మల్‌లోని షేక్ సాహెబ్‌పేట్, వెంకటాద్రిపేట్, గుల్జార్ మార్కెట్, ఇస్లాంపుర కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

దిలావర్‌పూర్‌లో..

దిలావర్‌పూర్ నవంబర్ 20 : దిలావర్‌పూర్ లో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సుభాష్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్న దేవేందర్‌రెడ్డి, మంత్రి అల్లుడు రంజిత్‌రెడ్డి నాయకులు పాల్గొ అనిల్, దనే రవి, సప్పల రవి, శ్రీనివాస్‌రెడ్డి, అన్వర్‌ఖాన్ పాల్గొన్నారు.

సోన్‌లో..

సోన్, నవంబర్ 20 : సోన్‌లోని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ముడుసు సత్యనారాయణ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ వినోద్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, మాజీ చైర్మన్ దాసరి శ్రీనివాస్, నాయకులు ప్రసాద్, పత్తి రాజు, కాంతయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారంగాపూర్ : గోపాల్ పేట్‌లో మంగళ హారతులతో మంత్రికి స్వాగతం పలుకుతున్న మహిళలు

సోన్ : ప్రచారం చేస్తున్న ముడుసు సత్యనారాయణ, నాయకులు

మస్తాన్ దుబ్బా కాలనీలో చోరీ

సోన్, నవంబర్ 20: నిర్మల్ పట్టణంలోని మస్తాన్ దుబ్బా దోబీ కాలనీలో ఆదివారం దొంగలు బీభత్సం సృష్టించారు. ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న గంగయ్య తన భార్యను చికిత్స కోసం హైదరాబాద్ దవాఖానకు తీసుకెళ్లారు. దీంతో ఎవరూ లేని ఇండ్లను టార్గెట్ చేసిన దొంగలు ఆదివారం రాత్రి ఇంట్లో చొరబడి 8 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ. 20 వేల నగదును అపహరించినట్లు ఎస్ఐ తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పేర్కొన్నారు.

కేజీబీవీలో బాలికల దినోత్సవం

నిర్మల్ టౌన్, నవంబర్ 20 : జిల్లా కేంద్రంలోని కేజీబీవీ అర్బన్ పాఠశాలల్లో బాలికల దినో =త్సవాన్ని సోమవారం నిర్వహించారు. కేజీబీవీ పాఠశాల హెచ్ఎం సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పురస్కారం ప్రదానం

నిర్మల్ అర్బన్, నవంబర్ 20 : జాతీయ స్థాయిలో విమల సాహితీ సాహిత్య పురస్కారం నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి, చరిత్ర పరిశోధకులు ఉపాధ్యాయుడు డాక్టర్ తుమ్మల దేవరావ్ అందుకున్నారు. సోమవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్‌లోని దొడ్డి కొంరయ్య మీటింగ్ హాలులో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న రిటైర్డ్ వైస్ చాన్స్‌లర్ కొలుకలూరి ఇనాక్ పురస్కారం అందించారు.

FORMAT C-1
(For candidate to publish in Newspapers,TV)

Declaration about Criminal Cases

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Drs. Vs. Union of India & Anr.)

Name & address of Candidate **ALLOLA INDRAKARAN REDDY S/o. Allola Narayan Reddy R/o.1-66, YELLAPALLY Vg.Nirmal Rural & Dist.**
Name of Political Party **BHARAT RASHTRA SAMITHI (BRS)**
Name of Election **Legislative Assembly Elections (MLA)**
Name of Constituency **Nirmal Constituency (009)**

I **ALLOLA INDRAKARAN REDDY** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Pending Criminal Cases		Details about cases of conviction of Criminal offences			
Sl. No.	Name of Court	Case No. and Status of case	Section(s) of Acts Name of Description of offence(s)	Name of court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed
1					
	NIL	NIL	NIL	NIL	NIL

Sd/- ALLOLA INDRAKARAN REDDY
Nirmal Constituency (009)